ప్రజాశక్తి
ఆదివారం 11 జూన్ 2023 5
శ్రీ సత్యసాయి





కమ్యూనిటీ హాల్ ముందు కురుబ కులస్తులతో కలిసి నిరసన తెలుపుతున్న ఎంపీ గోరంట్ల మాధవ్

మోగనున్న బడిగంట

◆ రేపు పాఠశాలల పునఃప్రారంభం ◆ సిద్ధం అవుతున్న తరగతి గదులు ◆ పలు పాఠశాలల్లో సమస్యల స్వాగతం

దాదాపు రెండు నెలల తరువాత పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. వేసవి సెలవుల ముగింపు అనంతరం సోమవారం నుంచి తరగతులు ప్రారంభం అవుతున్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని పాఠశాలల పునఃప్రారంభానికి ఇప్పటికే విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆయా పాఠశాలల తరగతి గదులనూ సిద్ధం చేశారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను పాఠశాలలకు పంపే ఏర్పాట్లలో నిమగ్నం అయ్యాయి. నాడు-నేడు పనులు జరుగుతున్నా ఇంకా చాలా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పూర్తి స్థాయిలో జరగనట్లు తెలుస్తోంది. పట్టణ ప్రాంతాల్లో పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నా, గ్రామాల్లో పాఠశాలల పరిస్థితి ఇబ్బందిగానే ఉంది.



ప్రజాశక్తి-హిందూపురం

ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొత్తం 5129 పాఠశాలలుంటే ప్రభుత్వ పాఠశాలలు, 3841 ప్రయివేటు పాఠశాలలు ఉన్నాయి. వీటి పరిధిలో 3,58,072 మంది విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ ప్రభుత్వం పుస్తకాలు, బ్యాగులు, యూనిఫామ్, బెల్టులు, బూట్లు జగనన్న విద్యా కానుక (జెవికె) కింద అందజేయాల్సి ఉంది. పాఠశాలల ప్రారంభం రోజును వీటిని అందిస్తామని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఏ మేరకు ఇవి పాఠశాలలకు చేరాయన్న దానిపై ఇప్పటికీ స్పష్టత లేకుండా ఉంది. మొత్తం విద్యార్థులకు ఒకే సారి ఇస్తారా లేక గతేడాది మాదిరిగానే కొద్దిమంది విద్యార్థులకు అందజేసి తరువాత ఇస్తామని చెబుతారన్న అన్నది తెలియాల్సి ఉంది. .

అసంపూర్తిగానే నాడు-నేడు పనులు

ప్రభుత్వ పాఠశాలలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాడు-నేడు పనులను ప్రారంభించింది. వీటి ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికే రెండు విడతలుగా ఈ పనులు జరిగాయి. మూడో విడత పనులు జరుగుతున్నాఇయ. అయితే ఈ పనులు చాలా పాఠశాలల్లో అసంపూర్తిగా జరుగుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లో కొంత మేర పనులు జరిగినా, గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఆ వేగంతో పనులు జరగనట్లు తెలుస్తోంది. పాత తరగతి గదిలోనే ఈ ఏడాది కూడా పాఠాలు బోధించే పరిస్థితి చాలా పాఠశాలల్లో కన్పిస్తోంది. శిథిలమైన తరగతి గదులు నేటికీ చాలా పాఠశాలల్లో దర్శనం ఇస్తున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కొన్ని పాఠశాలల్లో కనీసం మరుగుదొడ్లు కూడా లేని పరిస్థితి. కొన్ని పాఠశాలల్లో మరుగుదొడ్లు లేకపోగా ఉన్నచోట్ల ఉపయోగించే స్థితిలో లేవు. దీంతో పిల్లలు ఆరు బయటకు వెళ్లక తప్పని దుస్థితి. దీంతో బాలికలు ఇబ్బంది పడుతున్నారు. అనేక పాఠశాలల్లో తరగతి గదులు అధ్వానంగా ఉన్నాయి.కొన్ని పాఠశాలలకు ప్రహరీలు లేవు. పక్కనే మురుగు కాలువలు ఉన్నాయి. దీంతో పశువులు, పందులు వంటివి పాఠశాలల ఆవరణల్లో తిరుగుతూ విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. మరికొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు ప్రత్యేక గదులు లేవు. దీంతో తరగతి గదుల పక్కన... లేదంటే పాఠశాలలో ఓ మూలన నాలుగు బండల మాటున వంటలు తయారు చేస్తున్నారు. ఆరుబయట వంట శాలలు ఉన్న పాఠశాలల్లో వర్షాకాలం వచ్చిందంటే వంటలు చేయడానికి ఇబ్బందిగా ఉంటోంది. మొత్తం మీద ఈ సారి కూడా చాలా వరకు పాఠశాలల్లో విద్యార్థులకు సమస్యలు స్వాగతం పలికేలా పరిస్థితి కన్పిస్తోంది.

తెగని 'వెంకటాపురం' పంచాయితీ

◆ ఎంపీ గోరంట్ల మాధవ్ నిరసన

◆ కురుబ కమ్యూనిటీ హాల్ తెరవాలంటూ డిమాండ్

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

అధికార పార్టీలో బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం గ్రామంలోని కురుబ కమ్యూనిటీ హాల్ వివాదం కాకరేపుతోంది. గత మూడు రోజులుగా ఈ వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. శనివారం నాడు హిందూపురం ఎంపీ కమ్యూనిటీ హాల్‌ను తెరవాలంటూ ఏకంగా ఆ గ్రామంలో నిరసనకు దిగడం తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం గ్రామంలో కమ్యూనిటీ హాల్ ఉంది. ఈ భవనానికి సంబంధించి ఆ గ్రామంలో కురుబ కులస్తులు ఏడు సంవత్సరాల క్రితం స్థలాన్ని పంచాయతీ వారితో తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో భవనం, గుడిని నిర్మించుకునేందుకు నిధులు కావాలంటూ టిడిపి ప్రభుత్వ హయాంలో అప్పటి ఎంపీ జేసీ దివాకర్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన ఆయన రూ.10 లక్షల ఎంపీ నిధులు మంజూరు చేశారు. అయితే గుడి పేరుతో నిధులు మంజూరు అయ్యేందుకు సాంకేతిక సమస్యలు రావడంతో దానిని కమ్యూనిటీ హాల్‌గా మార్చి నిధులు మంజూరు చేయించుకున్నారు. భవనం నిర్మాణ పనులు పూర్తయిన తరువాత అందులో కురుబ కలస్తులు వజ్జనప్ప, అతకల్లప్ప స్వామి విగ్రహాలను ఏర్పాటు చేసుకుని గత ఆరేళ్లుగా పూజలు చేసుకుంటున్నారు.

కమ్యూనిటీ హాల్ అంటూ వివాదం..

ఇటీవల ఆ గ్రామంలో కొందరు అధికార పార్టీ నేతలు ఆ భవనం కమ్యూనిటీ హాల్‌కు చెందినదని దానిని మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించుకునేందుకు కేటాయించాలంటూ అధికారులను కోరారు. దీనికి పంచాయతీ అధికారులు అంగీకరించారు. ఈ మేరకు ఆ భవనానికి మూడు రోజుల క్రితం తాళాలు వేశారు.

ఎంపీ మాధవ్ నిరసన

కురుబ కమ్యూనిటీ హాల్‌కు తాళాలు వేయడంపై ఆ గ్రామ కురుబలు శుక్రవారం నాడు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఇదే విషయాన్ని ఎంపీ గోరంట్ల మాధవ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన శనివారం నాడు వెంకటాపురం గ్రామానికి చెరుకుని కురుబ కులస్తులతో కలిసి కమ్యూనిటీ భవనం వద్ద నిరసన తెలిపారు. ఒక్కసారిగా మాధవ్ నిరసనతో అధికార పార్టీ నాయకుల్లో అలజడి నెలకొంది. పోలీసులు, పంచాయతీ అధికారులు అక్కడికి చేరుకుని ఎంపీతో మాట్లాడారు. అనంతరం కమ్యూనిటీ భవనం తలుపులు తీయించారు. కురుబలు అందులో యథావిధిగా పూజలు చేయించేలా చర్యలు తీసుకోవాలంటూ ఎంపీ అధికారులకు సూచించారు. కాగ ఈ ఘటన అధికార పార్టీలో పెను దుమారాన్ని రేపుతున్నట్లు తెలుస్తోంది. ఎంపీ గోరంట్ల మాధవ్ చర్యను శింగనమల నియోజకవర్గ అధికార పార్టీ నేతలు తప్పుబడుతున్నట్లు తెలుస్తోంది. తన పార్టీమెంట్ పరిధిలోకి రాని గ్రామంలోకి వచ్చి ఎంపీ నిరసన చేయడం ఏమిటంటూ వైసిపి ఎస్సీ సెల్ బుక్కరాయసముద్రం మండల అధ్యక్షుడు ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం మీద వెంకటాపురం దేవుళ్ల పంచాయితీ అధికార పార్టీలో పెను దుమారాన్నే రేపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.



వెంకటేశ్‌నాయక్

హాకీ రాష్ట్ర జట్టు కెప్టెన్‌గా వెంకటేశ్ నాయక్

ధర్మవరం టౌన్ : హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 22వ తేదీ వరకూ ఒడిశాలో జరుగుతున్న 13వ జాతీయ జూనియర్ పురుషుల హాకీ ఛాంపియన్ షిప్ పోటీలో పాల్గొనే హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ధర్మవరం క్రీడాకారుడు వెంకటేశ్ నాయక్ కెప్టెన్‌గా ఎన్నికైనట్లు జిల్లా హాకీ కోచ్ హుస్సేన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. దీంతో వెంకటేశ్ నాయక్‌ను కోచ్‌తో పాటు హాకీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడు బంధనాదం సూర్యప్రకాశ్, హాకీ సంఘం జిల్లా అధ్యక్షుడు బివి శ్రీనివాసులు, గౌరవాధ్యక్షుడు బండి వేణుగోపాల్, ప్రతినిధులు పల్లెం వేణుగోపాల్, ఉడుముల రాము, గౌరీప్రసాద్, అంజన్న అభినందించారు.

జగన్ పాలనలో ప్రజలపై విద్యుత్ భారాలు



పల్లె రఘునాథరెడ్డి



విలేకరులతో మాట్లాడుతున్న గుండుమల తిప్పేస్వామి



బికె.పార్థసారథి

ప్రజాశక్తి-పెనుకొండ

జగన్ ప్రభుత్వం చేతగానితనం వల్లే రాష్ట్రంలో విద్యుత్ కోతలు, ఛార్జీల పెరిగాయని టిడిపి జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి బికె పార్థసారథి శనివారం ఓ ప్రకటనలో పేర్కొ న్నారు. రాష్ట్రంలో విద్యుత్ రంగ సమస్యలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయన్నారు. ప్రస్తు తం గృహావసరాలకు విద్యుత్ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. రైతులు విద్యుత్ కోసం ఎదురుచూడాల్సి ఉందని, దీనికితోడు స్మార్ట్ విద్యుత్ మీటర్లు బిగిస్తున్నారని, ఈ కాంట్రాక్ట్‌ని అవినాష్‌రెడ్డికి సంబంధించిన కంపెనీకి కట్టబెట్టాడన్నారు. దేశ వ్యాప్తంగా యూని ట్ విద్యుత్ రూ. 4కు కొంటుంటే జగన్ రూ. 8కు కొంటున్నాడన్నారు. ఏడుసార్లు విద్యుత్తు ఛార్జీలు పెంచి విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి జగన్ అన్నారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుని విద్యుత్ రంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని తెలిపారు.

విద్యుత్ ఛార్జీల పెంపుతో పేదలపై పెనుభారం : పల్లె

పుట్టపర్తి అర్బన్ : వైసీపీ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్యుల నడ్డి విరుస్తోందని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. పట్టణంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రంలో విద్యుత్ రంగం నిర్వీర్యం అయ్యిందని, విద్యుత్ కోతలతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నార న్నారు. టిడిపి హయాంలో ఒక్క రూపాయి కూడా ఛార్జీల మోత లేదన్నారు. పాలన చేతగాని ఈ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజు దగ్గరపడిందన్నారు.

విద్యుత్ కోతలు, ఛార్జీల పెంపు తగదు :

మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

మడకశిర : వైసిపి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రంలో విద్యుత్ రంగం నిర్వీర్యమైందని, విద్యుత్ కోతలతో ప్రజలు, రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి ఆరోపించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ అధికా రంలోకి వచ్చాక 2022లో పవర్ హాలిడే ప్రకటించారని విమర్శించారు. తక్కువ ఓల్టేజీ విద్యుత్ సరఫరా కారణంగా చేనేత కార్మికులు, ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతులకు 9 గంటల విద్యుత్ హామీని అమలు చేయడంలో వైసిపి విఫలమైందని తెలిపారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కనీసం 3-4 గంటల విద్యుత్ కూడా అందడం లేదన్నారు. విద్యు త్ ఛార్జీల పెంపుతో రూ. 1.47 కోట్ల కుటుంబాలపై భారం మోపారని తెలిపారు. కార్యక్రమం లో పట్టణ అధ్యక్షుడు మనోహర్, లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ ఉమాశంకర్ పాల్గొన్నారు.

'పురం'లో బాలయ్య అభిమానుల సందడి

◆ ఘనంగా జన్మదిన వేడుకలు ◆ విదురాశ్వర్థంలో కేక్‌కట్ చేసిన కన్నడ హీరో శివరాజ్‌కుమార్

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం ఎమ్మెల్యే సినీ హీరో నందమూరి బాలకష్ణ 63వ జన్మదిన వేడుకలను శనివారం నాడు టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నివాసం వద్ద సినిమా థియేటర్లు, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు, బాలయ్య అభిమానులు పట్టణంలోని కొట్నూరులో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. సేవా మందిరం వద్ధాశ్రమంలో ఫ్యాన్లు పంపిణీ చేసి కేక్ కట్ చేసి వద్ధులకు మంచిపెట్టారు. గురునాథ థియేటర్లో నరసింహనాయుడు సినిమా రీ రిలీజ్ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. హిందూపురం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కౌన్సిలర్ ముదిరెడ్డిపల్లి నాగేంద్ర, వీరశేఖర్, నాగరాజు ఆధ్వర్యంలో పేదలకు చీరలను పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పుల్లగుంట అంజన ఆధ్వర్యంలో నిర్వహించారు. హిందూపురం సమీపంలోని కర్నాటక విధురశ్వర్థంలో బాలకష్ణ స్నేహితుడు కన్నడ హీరో శివరాజ్ కుమార్(రాజ్‌కుమార్ కుమారుడు) షూటింగ్ ఉంది. అక్కడ ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. శివరాజ్‌కుమార్‌తో కేక్ కట్ చేయించి సంబరాలు చేసుకున్నారు. ఎండిఎస్ బ్రదర్స్ ఆధ్వర్యంలో 63 మందితో ప్రభుత్వ అసుపత్రిలో రక్తదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యారూ సాబ్, హిదయాతుల్లా, ఇందాద్, పార్లమెంట్ కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, నాగరాజు, పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, నవీన్, రఘు, అభిషేక్, అమీన్, బేవినహళ్లి ఆనంద్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు అంజినప్ప, షఫీవుల్లా, రామంజినమ్మ, నాయకులు అమర్నాథ్, పరిమళ, కౌన్సిలర్లు రాఘవేంద్ర, దుర్గా నవీన్, నాగేంద్ర, హరీష్, తిమ్మయ్య, సుమో సీనా, మంగేష్, చంద్రమోహన్, రామాంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, ఆమీన్, షబ్బీర్ పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న బాలయ్య అభిమానులు



బాలయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కన్నడ సినీ నటుడు శివ రాజ్ కుమార్

ప్రమాదాలపై అవగాహన కల్పించండి : డీఎస్పీ

ప్రజాశక్తి-బత్తలపల్లి

మండలంలో జరిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ధర్మవరం డీఎస్పీ టీ.శ్రీనివాసులు పోలీసు సిబ్బందికి సూచించారు. ఆయన శనివారం బత్తలపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి కేసులు, సీడీ ఫైల్, పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఫ్యాక్షన్, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతు న్నాయని వాటిపై దృష్టి సారించి అవసరమైన చోట వేగ నిరోధకాలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం కేసుల ప్రగతి, క్రైమ్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. డీఎస్పీ వెంట సీఐ మన్సూరుద్దీన్, ఎస్ఐ టీవీ శ్రీహర్ష ఉన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

ప్రజాశక్తి-హిందూపురం

2022-23 విద్యాసంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్‌తో పాటు ఉన్నత విద్యలో ప్రతిభా కనబర్చి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు శనివారం బలిజ సంఘం ఆద్వర్యంలో పట్టణంలోని రోటరీ క్లబ్‌లో ప్రతిభా పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం నాయకులు మారుతీ శ్రీనివాస్, వెంకట రాముడు, ప్రభాకర్‌లు మాట్లాడుతూ బలిజ విద్యార్థులను ప్రోత్సహించాలని సంకల్పించి ఎపి ఆగ్రోస్ ఛైర్మన్ నవీన్ నిశ్చల్ సహకారంతో ప్రతిభా పురష్కారాలను అందించామన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నతంగా ఎదగాలన్నారు. అనంతరం 10వ తరగతిలో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన ఆద్విక్, 7వ ర్యాంకు సాధించిన నిత్యతో పాటు 40 మందికి అభినందించి, మెమోంటోలను అందించారు. ఈ కార్యక్రమంలో రాయల్ గోపాల్, ఉమేష్, పాపయ్య, శివరామ్, శ్రీనివాస్, అశ్వర్థ, శ్రీనివాస్, రమేష్, రమణ పాల్గొన్నారు.



ప్రతిభా పురస్కారాలు పొందిన విద్యార్థులతో బలిజ సంఘం నాయకులు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

అంధత్వ నివారణకు కృషి చేద్దాం

ప్రజాశక్తి-హిందూపురం

చూపులేని వారికి ట్రినిటీ ఆర్గనైజేషన్, బెంగళూరుకు చెందిన శంకర్ నేంత్రాలయ వారు సంయుక్తంగా కలిసి ఉచితంగా అంధత్వ నివారణకు చేస్తున్న కృషి అభినందనీయమని జామీయ మసీదు ముతవల్లీ నూరూల్లా పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని అల్‌హిలాల్ పాఠశాల ఆవరణంలో 97వ ఉచిత మెగా కంటి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెలా రెండవ శనివారం ట్రినిటీ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. 650 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 195 మందిని శస్త్ర చికిత్సకోసం బెంగళూరుకు తరలిచారు. గత నెల 215 మందికి శస్త్ర చికిత్సలు నిర్వహించిన వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ ఆర్గనైజేషన్ అధ్యక్ష కార్యదర్శులు కుమార్ రాజా, ఉషారాణి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ మాధవి, క్యాంపు మేనేజర్ నాగరాజ్, శివప్రసాద్, శంకర్ కంటి ఆసుపత్రి బందం, జామీయ మసీదు కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

రాయలపాలనను తలపించేలా అభివృద్ధి చేస్తాం

ఎమ్మెల్యే శంకర నారాయణ



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శంకర నారాయణ

ప్రజాశక్తి -పెనుకొండ

రాయల నాటి వైభవం గుర్తు చేసేలా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే శంకర నారాయణ పేర్కొన్నారు. ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నుంచి కొండ రోడ్డు వరకూ శనివారం బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ, ఆర్అండ్‌బి ఇంజనీర్ ఇన్ చీఫ్ నయీముల్లా, సబ్ కలెక్టర్ కె.కార్తీక్, ఆర్అండ్‌బి ఎస్ఈ ఓబుళరెడ్డి, డిఈ నాగరాజు, ఏజిపిఎం భాస్కర్‌రెడ్డి, తదితరులతో కలిసి కొండ రోడ్డను ప్రారంభించారు. అనంత రం బైక్ ర్యాలీగా కొండ పైకి వెళ్లి శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ సీఎం జగన్ సహకారంతో కొండపైకి రూ. 14 కోట్లతో రహదారి పనులను పూర్తి చేయించా మన్నారు. కొండను పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయడానికి బెంగుళూరులోని ఇస్కాన్ సంస్థకు భూమిని అప్పగించారని, త్వరలోనే దేవాలయ అభివృద్ధి పనులను ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఫరూక్, వైస్ ఛైర్మన్ సునీల్, జయారెడ్డి, ఎంపీపీ గీతారామ్మోహన్‌రెడ్డి, వెంకటరత్నం, మండల కన్వీనర్ బాబు, టౌన్ కన్వీనర్ నరసింహా, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సాగుకు సమాయత్తం



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ముంగారు వానలు మొదలయ్యాయి. జూన్ నెల నుంచి ఖరీఫ్ మొదలవుతుంది. సీజన్ ప్రారంభమవడమే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లాలోనూ వర్షాలు మొదలయ్యాయి. ఇది వరకే మేనెలలోనూ వర్షాలు పడ్డాయి. దీంతో రైతులు దుక్కులు చేసుకునే పనిలో వున్నారు. ఇప్పుడు పడుతున్న వర్షాలతో వ్యవసాయ పనులు మరింతగా ఊపందుకున్నాయి. అయితే వర్షాలు అన్ని మండలాల్లోనూ ఒకే రకంగా వానలు పడలేదు. అనంతపురం జిల్లాలో జూన్‌లో తొమ్మిది మండలాల్లో ఇంకా పదును కాలేదు. అయితే విత్తనం విత్తుకోవడానికి ఇంకా సమయం ఉండటంతో ఈనెలలో ఒకటి, రెండు మంచి వర్షాలు పడినా సాగుకు సిద్ధమవుతారు. ఒకవైపు ప్రభుత్వం సబ్సిడీ వేరుశనగ విత్తనకాయలను పంపిణీ చేస్తోంది. ఇతర పంట విత్తనాలు కూడా పంపిణీ చేపట్టింది. రైతులు కొనుగోళ్లు ప్రారంభించి విత్తనాలు విత్తుకునేందుకు సమయత్తమవుతున్నారు. అందుకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చుకునే పనిలోపడ్డారు. ప్రభుత్వం ఈ వారంలో రైతు భరోసా, పంటల బీమాను రైతుల ఖాతాల్లోకి జమ చేసింది. ఇది కొంత వరకు తోడ్పాటు కానుంది. అయితే ఇప్పుడున్న ధరల్లో ఇవి ఏ మాత్రం సరిపడే పరిస్థితి లేదు. డీజిల్ ధరలు పెరుగుదలతోపాటు, విత్తనాలు, ఎరువుల మందులు ధరలు పెరిగాయి. ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా సాగయ్యేది వేరుశనగ పంటయే. వర్షాధారం కిందనే ఇది సాగవుతుంది. రెండు జిల్లాల పరిధిలో కలిపి 16 లక్షల ఎకరాల వరకు సాధారణ సాగుంటుంది. అయితే గత కొంతకాలంగా ఈ విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. గత ఖరీఫ్‌లో 12 లక్షల ఎకరాలకే పరిమితమైంది. తక్కినది పత్తి, కంది, ఆముదం పంటల సాగు పెరుగుతోంది. ఈ సీజన్ సాగునీటి అంచనాలు జలవనరుల శాఖ అధికారులు అంచనా వేశారు. ప్రధాన జలవనరులుగానున్న తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ద్వారా జిల్లాకు వచ్చే నీటిని తుంగభద్ర అధికారులతోపాటు ఇంజినీర్లు అంచనావేశారు. 28 టీఎంసీల వరకు తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ద్వారా జిల్లాకు పొందే అవకాశముందని అంచనా వేశారు. అయితే ప్రస్తుతం తుంగభద్ర డ్యామ్‌లో నీటి నిలువలు పూర్తిగా అడుగంటాయి. జులైకి నీటి విడుదల ఉండే అవకాశముంటుందని అంచనా వేశారు. అంతలోపు వర్షాలొచ్చి నీరు డ్యామ్‌లోకి చేరితే తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు నీటిని పొందేందుకు వీలుంటుంది. అక్కడి నీటి లభ్యతను బట్టి జిల్లాలోనూ సాగునీటి సలహా మండలి సమావేశం నిర్వహిస్తారు. నీటిని జిల్లాలో ఏ రకంగా పంపిణీ చేయాలన్నది సాగునీటి సలహా మండలిలో నిర్ణయించనున్నారు. హంద్రినీవా నీరు కూడా శ్రీశైలం జలాశయంకు వచ్చే నీటి లభ్యతను బట్టి రానుంది. గతేడాది తుంగభద్ర, శ్రీశైలం రెండింటి వల్ల జిల్లాకు 50 టిఎంసిలకు వరకు నీరు వచ్చింది. దీంతో చెరువులు, జలాశయాల్లో ఇప్పటికీ నీరు పుష్కలంగానే ఉండటం గమనార్హం. ఈ ఏడాది జూన్ నుంచి మంచి వర్షాలొస్తే ఆయకట్టుకు పెద్దగా సమస్య లేకుండా ఉండదు. జిల్లాలో రెండు రోజులుగా తేలికపాటి వర్షాలు పడుతున్నాయి. ఏదిఏమైనా ఖరీఫ్ సాగుకు అవసరమైన సన్నద్ధత అటు రైతుల నుంచి ఇటు అధికారుల నుంచి కూడా ప్రారంభమైంది. ఇక నుంచి పనులు ఊపందుకోనున్నాయి.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

కదిరి టౌన్ : అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే సిద్దారెడ్డి పేర్కొన్నారు. కదిరి మున్సిపాలిటీ, నిజాంవలీ కాలనీ, 15వ వార్డు షేక్ సెంటర్, శమీర్ వీధి, ఇరానీ వీధి, చర్చి వీధుల్లో శనివారం ఎమ్మెల్యే సిద్దా రెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ ద్వారా నిజమైన లబ్ధిదారుల్ని ఎంపిక చేసి ఇంటి వద్దనే సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఇస్మాయిల్, మున్సిపల్ ఛైర్మన్, మున్సిపల్ కమిషనర్, వైస్ ఛైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి చర్యలు

గోరంట్ల రూరల్ : మండలంలో నూతనంగా ఏర్పడిన పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వాటి అభివృద్ధికి తక్షణ చర్యలు చేపడతామని ఎమ్మెల్యే మాల గుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. ఆయన శనివారం మండలంలోని పుట్టగుండ్లపల్లికి వెళ్లారు. ఈ సందర్భంగా సర్పంచి నర్సిరెడ్డి పంచాయతిలోని పలు సమస్యలను ఆయనకు వివరించగా వాటిని సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఎంపీటీసీ ఓబుల్ రెడ్డి, మండల కన్వీనర్ లక్ష్మీనరసింహ, వైసిపి నాయకులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్యసాయి భజన మందిరాలు ప్రారంభం

లేపాక్షి : శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని మద్దిపి, నాగానపల్లి గ్రామాల్లో శ్రీసత్యసాయి భజన మందిరాలను శ్రీసత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యసాయి ప్రశాంతి పతాకావిష్కరణ, బాలవికాస్ మోడల్ క్లాస్ ప్రదర్శన, మహామంగళహారతి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సత్యసాయి బాబా చిత్రపటాలను పల్లకీలో ఉంచి ఊరేగించారు. కార్యక్రమంలో శంకరనారాయణ, వేదం ప్రసాద్, జీఆర్ రావుప్రసాద్, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించండి

ధర్మవరం టౌన్ : సకాలంలో విద్యుత్ ఛార్జీలను చెల్లించి, విద్యుత్ శాఖ అభివృద్ధికి తోడ్పడాలని డీఈఈ నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుడు ఇంటి వద్దనే ఉండి ఏటీఎం/డెబిట్ కార్డ్ /క్రెడిట్ కార్డ్ /ఆన్‌లైన్, మొబైల్ యాప్‌లోని బిహెచ్ఎం, బిల్లు డెస్క్, ఏపీ ఆన్‌లైన్, ఫోన్ పే, గూగుల్ పే ద్వారా బిల్లులు చెల్లించవచ్చునని తెలిపారు. ఈ అవకాశం లేని వారు నేరుగా కాయగూరల మార్కెట్ వద్ద ఉన్న విద్యుత్ కార్యాలయంలో చెల్లించవచ్చన్నారు. ఇంటికి బిల్లు ఇచ్చిన 14 రోజులోఅల చెల్లించి సర్ ఛార్జి నుంచి మినహాయింపు పొందవచ్చునని తెలిపారు. విద్యుత్ సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు గాని, ల్యాండ్ నెంబర్ 08559-22345కు ఫిర్యాదు చేయాలన్నారు.

విద్యుత్ సర్‌ఛార్జీలను తగ్గించాలి

బుక్కపట్నం : పెంచిన విద్యుత్ సర్‌ఛార్జీలను వెంటనే తగ్గించాలని మండల టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలపై పెనుభారం మోపుతూ బాదుడు కార్యక్రమం ప్రవేశపెట్టిందన్నారు. విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని లేనిపక్షంలో టిడిపి ఆధ్వర్యంలో ఆందోళన ఉధృం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు లావణ్య గౌడ్, నాయకులు వెంకటరాముడు, సయ్యద్‌బాషా, కేశవ నాయుడు, శ్రీరాములు, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర్ల అభివృద్ధికి సీఎం జగన్ కృషి

కొత్తచెరువు : వడ్డెర్ల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం తెలిపారు. ఆయన శనివారం స్థానిక పెద్దమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వడ్డెర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డెర్లకు రెండు ఎమ్మెల్సీ పదవులను కేటాయించి చట్టసభల్లోకి మొట్టమొదటి సారిగా ప్రవేశం కల్పించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి గెలుపే ధ్యేయంగా వడ్డెర్లందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ముదిరాజు, నారాయణ, పూజారి పెద్దన్న, శ్రీనివాసులు, నారాయణస్వామి పాల్గొన్నారు.

ఎన్‌హెచ్-42 రోడ్డు విస్తరణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ

ప్రజాశక్తి-బత్తలపల్లి

సీఎం జగన్ ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ రాష్ట్ర అభివృద్ధితో పాటు జాతీయ రహదారుల నిర్మాణానికి అత్యధికంగా నిధులు తీసుకొస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని రామాపురం-దంపెట్ల సమీపంలో చిత్రావతి నది వద్ద రూ. 652.8 కోట్ల వ్యయంతో చేపట్టిన 4 వరుసల రహదారి (జాతీయ రహదారి-42 రోడ్డు విస్తరణ) నిర్మాణం, చిత్రావతి రివర్ క్రాసింగ్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి ఎంపీ గోరంట్ల మాధవ్‌తో కలిసి భూమిపూజ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ పనులను ఏడాదిలోపు పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే రహదారి పనులకు భూసేకరణ పూర్తి కావచ్చిందని త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ధర్మవరం పట్టణం మీదుగా చేపట్టనున్న బైపాస్ పనులకు ఆటంకాలు లేకుండా చేస్తామన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ యుగేశ్వరి దేవి, ఎన్‌డి ఐఎస్‌ఫ్రా ఎండీ మంజునాథ్ దేవేంద్రన్, ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, లైనింగ్ ఇన్‌ఛార్జి జగదీష్‌రెడ్డి, ఏఈ ధనలక్ష్మి, డీఈ భానుప్రతాపరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుసూదన్‌రావు, ఏడీ కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి బగ్గిరి త్రివేణిరెడ్డి, వైస్ ఎంపిపి వెంగళ రెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే,ఎంపీ, తదితరులు

రోడ్ కమ్ చెక్‌డ్యాం నిర్మాణ పనుల పరిశీలన

మండల పరిధిలోని అప్పరాచెరువు గ్రామ సమీపంలో వెలసిన సంగమేశ్వర క్షేత్రం వద్ద ప్రవహిస్తున్న చిత్రావతి నదిపై ఆర్‌డిటి సహకారంతో రూ.1.80 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రోడ్డు కమ్ చెక్ డ్యాం నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పరిశీలించారు. ఇది పూర్తయితే 8 గ్రామాల ప్రజల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందన్నారు. భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు.

నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్

ప్రజాశక్తి-హిందూపురం

నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే కాకుండా అన్ని విధాలా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతంమైన నియోజక వర్గంగా తీర్చిదిద్దడే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌ఛార్జి షేక్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. శనివారం 9వ వార్డు శ్రీకంఠపురంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మ మోహన్ రెడ్డి సహాకారంతో హిందూపురం నియోజకవర్గ అభివద్ధికి మరింత కషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జబివుల్లా, కమిషనర్ ప్రమోద్ కుమార్ వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్న ఇక్బాల్


అందరినీ ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం-ఎమ్మెల్సీ

ఆపదలో ఉన్నా ప్రతి ఒక్కరినీ ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. పురపాలక సంఘం పరధిలోని 32వ వార్డులో రోడ్డు ఆక్రమణలో భాగంగా ఇంటిని కోల్పోయిన గిరిజకు శనివారం ఎమ్మెల్సీ తన నివాసంలో ఇంటి పట్టాతో పాటు ఇంటి నిర్మాణం కోసం రూ.80వేలు అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రేష్మాబాబు, శివ శంకర్ రెడ్డి, నౌషాద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే శంకర్ నారాయణ

పెనుకొండ : అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకా లు అందుతున్నాయని పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని వెంకటగిరి పాళ్యం పంచాయతీ పరిధిలోని మాక్కాజి పల్లి తాండా లో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంకర్ నారాయణ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నారాయణ కు, స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల లబ్ధి ప్రజలకుఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యే దృష్టికి సమస్యలను తీసుకురాగా వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించా రు. కార్యక్రమంలో ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి, ఇస్లాపురం సింగిల్ విండో అధ్యక్షులు కష్టారెడ్డి, మండల కన్వీనర్ నాగలూరు బాబు, పొగాకు రామచంద్ర, మునిమడుగు శ్రీనివాసులు, గొల్లపల్లి ప్రకాష్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచిలు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర నారాయణ

బాధిత కుటుంబాలకు పరిటాల శ్రీరామ్ పరామర్శ

బత్తలపల్లి : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రమాదబాధిత, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబా లను శనివారం ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పరామర్శించారు. రామాపురం గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మాదినేని చెన్నకేశవులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడటంతో వారి ఇంటికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే సంగాల పంచాయతీలోని కొత్తకట్ట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బోయ జింకల నారప్పను పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, చల్లా శ్రీనివాసనాయుడు, కాకర్ల సురేంద్రనాయు డు, రామాపురం కేశవ, చౌదరి, సుబ్బరాయుడు, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

పెంచిన కరెంటు ఛార్జీలను తగ్గించాలి

హిందూపురం : రాష్ట్రంలో ఆమాంతంగా పెంచిన కరెంటు ఛార్జీలను వెంటనే తగ్గించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇందిరమ్మ సర్కిల్‌లో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పెంచిన ఛార్జీలను వెంటనే తగ్గించకపోతే విద్యుత్ సంస్థలను ముట్టడిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్యాం, షాహిద్, హరిత, సంపత్, వంశీ, హనుమంత్రాయప్ప, కలీమ్, అన్వర్, ఫిరోజ్, ఇస్మాయిల్, బాషా తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు చీరలు పంపిణీ

హిందూపురం : వైసిపి నాయకులు, రెడ్డి జేఏసి జిల్లా అధ్యక్షులు వెంకటేష్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ చేతుల మీదుగా వృద్ధులకు చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, నక్కలపల్లి శ్రీరామ్ రెడ్డి, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, సర్పంచిలు, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మి, వైస్ చైర్మన్ నాగరాజు

నృత్యకళలను నేర్పడం అభినందనీయం

ధర్మవరం టౌన్ : భారతీయ సంస్కృతి, కళలను విస్తరింపచేయటం అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి పేర్కొన్నారు. పట్టణం లోని కళాజ్యోతి శనివారం సాయంత్రం మానస నృత్య కళాకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి నాట్య శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆమెతో పాటు వైస్ చైర్మన్ పెనుజూరు నాగరాజు, ఏపీ రంగస్థల సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దిరాజు ఆనంద్, కళాజ్యోతి కార్యదర్శి బి.రామకృష్ణ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా మానస నృత్య కళా కేంద్రం అధ్యక్షురాలు మానస మాట్లాడుతూ 30 మంది విద్యార్థులకు కూచిపూడి, భరత నాట్యం, జానపద గేయాలు నేర్పించామన్నారు. ఈ సందర్భంగా 30 మంది కళాకారులు చేసిన కూచిపూడి, భరత నాట్యం, జానపద గేయాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ముఖ్య అతిథులను, దాతలను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కత్తి ఆదిలక్ష్మి, గడ్డం వరలక్ష్మి, వైసిపి నాయకులు కాచర్ల అంజి, కళాజ్యోతి సభ్యులు ఎస్. రామకృష్ణ, సాంస్కృతిక మండలి వ్యవస్థాపకులు సత్రశాల ప్రసన్నకుమార్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

టిడిపి మేనిఫెస్టోతో తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు

రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ

ప్రజాశక్తి-పెనుకొండ

టిడిపి మినీ మేనిఫెస్టో చూసి తాడేపల్లి ప్యాలెస్ గోడలు బద్దలవుతున్నాయని పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్‌లో ఎన్నికల మినీ మేనిఫెస్టో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ చంద్రబాబు 'భవిష్యత్తుకు గ్యారంటీ' పేరుతో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రాన్ని లూటీ ఆంధ్రప్రదేశ్‌గా మార్చేసిన ఘనత జగన్ రెడ్డికే దక్కిందన్నారు. మంచి పరిపాలన దిశగా రాష్ట్ర ప్రజలు ఆలోచిస్తూ టిడిపికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి టిడిపి విజయమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



మినీ మేనిఫెస్టో పోస్టర్లను విడుదల చేస్తున్న సవితమ్మ

విజ్ఞానం పెంపొందించుకోవాలి

కొత్తచెరువు : గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ లాజర్ సూచించారు. స్థానిక గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ అధికా రి కె.జయరాం అధ్యక్షతన వేసవి శిక్షణ శిబిరం తరగతుల ముగింపు కార్యక్రమం నిర్వహించా రు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సెలవులను గ్రంథాలయాల ద్వారా సద్వినియోగం చేసుకున్నారన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు ప్రతిరోజూ పుస్తక పఠనం, ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు, ఇతర పోటీలను నిర్వహించి ఉత్తేజ పరిచారన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంత రం స్వీట్లు పంపిణీ చేశారు. పది మంది విద్యార్థులకు గ్రంథాలయ సభ్యత్వానికి డబ్బులు అందజేశారు. కార్యక్రమంలో పాఠకులు మహమ్మద్, రాఘవ, రాజేష్, భాస్కర్, సుబ్రహ్మణ్యం, రమేష్, అటెండర్ మునీర్, తదితరులు పాల్గొన్నారు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ లాజర్

ముదిగుబ్బ : స్థానిక గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరాన్ని శనివారం ఎంపిపి ఆదినారాయణ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి సమాజంపై అవగాహన పొందాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాలు చదివి జ్ఞానం పెంపొందించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బొజ్జేనాయక్, సిబ్బంది ఖాదర్ బాషా, పాఠకులు మునియాదవ్, ఉపాధ్యాయుడు నాగరాజునాయక్, తదితరులు పాల్గొన్నారు

ఆకట్టుకున్న విద్యార్థుల కరాటే విన్యాసాలు

కదిరి టౌన్ : కరాటే సాధనతో ఉల్లాసంగా ఆరోగ్యవంతంగా ఉండవచ్చుని మాస్టర్ అక్బర్ అలీ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో శనివారం కియో జపాన్ షాటోకాన్ కరాటే డు అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో అలీ నిర్వహించిన కరాటే బెల్ట్ ఎగ్జామినేషన్ లో విద్యార్థులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. పంచెస్, కిక్స్, కథాస్ టైల్స్ బ్రేకింగ్స్ వితౌ ట్ బ్యాలెన్స్ స్టోన్ బ్రేకింగ్, అమ్మాయిలు ప్రత్యేకంగా చేసిన నాన్ చాక్ రొటేషన్ అబ్బురపరి చాయి. విద్యార్థులు అసద్, హేమచంద్ర, రిమషా, ఫౌజియా, నిశాంత్ ఎల్లో బెల్టు సాధించారు. భరత్ ఆరంజ్ బెల్టు, సనత్, విజయ్ గ్రీన్ బెల్ట్, రామ్‌చరణ్, నవాజ్, దీక్షిత్ పర్పుల్ బెల్టు, విగ్నేష్ బ్రౌన్-3 సాధించగా వీరందరికీ కరాటే డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ అక్బర్ అలీ చేతులమీదుగా ధ్రువీకరణ పత్రం, బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో కరాటే కోచ్ వసుంధర, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన

తనకల్లు : మండల పరిధిలోని వంకపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం లో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు మూడు రోజుల నుంచి భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తు న్నారు. అందులో భాగంగా శనివారం చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామి వారిని దర్శించుకొన్నారు. భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, బీగం శంకర నాయుడు, తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, వార్డ్ మెంబర్ దామోదర్, ఆలయ కమిటీ ఛైర్మన్ కృష్ణ మాధవరెడ్డి, పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

ముదిగుబ్బ : పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని రామస్వామి తండాలో శనివారం ఎస్ఐ శరత్‌చంద్ర సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాలు, లోన్ యాప్, వేసవి సెలవుల్లో మహిళలపై నేరాలు, చోరీల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

నేరాలు ఘోరాలు

బాలికల అదృశ్యం కేసు ఛేదింపు

హిందూపురం : పట్టణంలోని ఆబాద్‌పేటలో ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యమైనట్లు తల్లిదండ్రులు మూడు రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఛాలెంజింగ్ తీసుకుని డిఎస్‌పి కంజాక్షన్ పర్యవేక్షణలో సిఐ ఈరన్న, ఎస్ఐ హరూన్‌బాషా రెండు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. శనివారం కొట్నూరు సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో ఆ బాలికలు ఉన్నట్లు సమాచారం అందడంతో ఎస్ఐ హరూన్ బాషా, కానిస్టేబుల్ లావణ్య, అనిల్‌లు వారిని సురక్షితంగా స్టేషన్‌కు తీసుకొచ్చారు. వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారి ఎదుట హాజరుపరిచి, మైనర్ బాలికలు కోరిక మేరకు అనంతపురం బాలసదన్‌లో చేర్పించారు. కేసును ఛేదించిన వారిని డిఎస్‌పి అభినందించారు.

ఆరుగురు మట్కా బీటర్ల అరెస్టు

పట్టణంలోని ఆబాద్‌పేట సమీపంలో శనివారం మట్కా జూదం పై సిఐ ఈరన్న ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఆరుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.1,50,650 నగదును స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి కంజాక్షన్ తెలిపారు. ఈ సందర్భంగా వన్ టౌన్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి డిఎస్‌పి వివరాలను వెల్లడించారు.

రైలు కిందపడి వాలంటీర్ ఆత్మహత్య

నల్లచెరువు : మండల పరిధిలోని జోగన్నపేట గ్రామానికి చెందిన రాజశేఖర్(27) గ్రామ వాలంటీర్‌గా పనిచేస్తుండేవాడు. కొన్ని రోజుల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతుండేవాడు. ఈక్రమంలో జీవితంపై విరక్తి చెంది శనివారం తెల్లవారుజామున రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలిసిన వెంటనే రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బాలుడు ఆత్మహత్య

కదిరి అర్బన్ : పట్టణంలోని శివాలయం వీధికి చెందిన ఓ బాలుడు శనివారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు.. శివాలయం వీధిలో నివాసం ఉంటున్న సరస్వతి కుమారుడు తరుణ్(15) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందాడు. వ్యక్తిగత కారణాలతోనే బాలుడు ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు ద్వారా తెలుస్తోంది. కారణాలు పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

నలుగురిపై కేసు నమోదు

రొద్దం: స్థానిక వైఎస్ఆర్ సర్కిలలో జరిగిన గొడవలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగస్వామి తెలిపారు. శనివారం వైఎస్ఆర్ సర్కిల్‌లో ఆటోలు నిలిపే విషయంలో వాగ్వాదాం చేసుకున్న పెనుకొండకు చెందిన మారుతి, రొద్దంకు చెందిన మారుతి, షబ్బీర్, షఫీఉల్లాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

సేవా కార్యక్రమాలు కొనసాగిస్తా

టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

నవాజంలో బడుగు బలహీన వర్గాల కోసం తన వంతు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పేర్కొన్నా రు. ఆయన శనివారం పట్టణంలోని తన నివాసంలో 43వ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు మధ్య ఘనంగా జరుపుకొన్నారు. ఆయన తుఫాను కారణంగా ఇబ్బందులు పాలైన సాయినగర్‌లో వారం రోజు ల పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే వికలాంగులు, మున్సిపల్ కార్మికులకు దుస్తులు, వృద్ధాశ్రమంలో పాలు, పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో కష్టాల్లో ఉన్న పలువురికి సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి సేవా స్ఫూర్తితో ప్రజలకు సేవలు అందించానని, ఆ సేవలు కొనసాగిస్తానన్నారు. అనంతరం పలు చోట్ల మొక్కలు నాటి, వృద్ధాశ్రమంలో పాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి అమ్మినేని కేశవనాయుడు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రామాంజనేయులు, నాయకులు హరినాథ్‌చౌదరి, గుట్లపల్లి గంగాధర్, సాధిక్‌వలి, లింగప్ప, ఊరువాకిలి వెంకటేశు, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలోమాట్లాడుతున్న సామకోటి



విద్యుత్ బిల్లులను చూపుతున్న టిడిపి నాయకులు

జగన్ సర్కార్‌కు నూకలు చెల్లాయి..

ధర్మవరం టౌన్ : ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజలపై మోయలేని భారం వేస్తున్న జగన్ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య ధ్వజమెత్తారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ బిల్లులు తడిసి మోపెడవుతున్నాయ న్నారు. ఈ నాలుగేళ్లలో వివిధ రకాల అదనపు ఛార్జీల పేరుతో ప్రజల నుంచి రూ. 57 వేల కోట్లు దండుకున్నారని మండిపడ్డారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని, లేనిపక్షంలో టిడిపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రజాఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కాచర్ల కంచన్న, మేకల రామాంజనేయులు, నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి షరీఫ్, అంబటి సనత్, కేశగాళ్ల శ్రీనివాసులు, అత్తార్ రహీంబాషా, చట్టా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కొత్తచెరువు : ప్రజలపై అధిక భారాలు మోపడం వైసిపి ప్రభుత్వానికి తగదని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్.శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, మాజీ సర్పంచి మాణిక్యం బాబా తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత పేద, మధ్య, తరగతి ప్రజలపై అధిక భారాలు మోపిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని వారు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, నాగేందర్ ప్రసాద్, బిసి సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు బండ్లపల్లి రాజు, మైనార్టీ మండల అధ్యక్షుడు సైకిల్ షాపు బాబా, నాయకులు సకల సుబ్బరాయుడు, సర్ఫుద్దీన్ పాల్గొన్నారు

పూర్వ విద్యార్థినుల అపూర్వ సమ్మేళనం

పెనుకొండ : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం 1994 -95లో పదో తరగతి చదివిన విద్యార్థినులు సమావేశమై అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. అలాగే పాఠశాలకు రూ. 10వేలు విలువచేసే మైక్ సెట్ అందజేశారు. మిత్రురాలు రసీద తల్లి వైద్యానికి రూ. 20 వేలు అందజేశారు.

ఘనంగా బాలయ్య జన్మదిన వేడుకలు

పుట్టపర్తి అర్బన్: ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ జన్మదినం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఎంఆర్‌పిఎస్ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బేకరీ గంగాధర్, ఐటిడిపి జిల్లా నాయకుడు కొత్తపల్లి జయప్రకాష్ వేర్వేరుగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జయప్రకాష్ బాలయ్యకు ఎల్లమ్మ తల్లి ప్రసాదం అందజేశారు.

తనకల్లు : బాలకృష్ణ జన్మదినం సందర్భంగా స్థానిక సరోజమ్మ టైలరింగ్ కేంద్రంలో మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ రెడ్డిశేఖర్‌రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్ కుమార్, రవి, మల్లికార్జున, దామోదర, హరినాయక్, రమణ, కృష్ణానాయక్, చిన్నప్ప, చంద్ర, శంకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : బాలయ్య జన్మదినం సందర్భంగా స్థానిక మౌనిక థియేటర్ వద్ద అభిమానులు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, బాలకృష్ణ అభిమానులు మధు, వేమా ప్రసాద్, చైతన్య, ఆది పాల్గొన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోరంట్ల: పట్టణంలోని ఆర్కే సినిమా హాలులో బాలయ్య అభిమానులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో థియేటర్ యజమాని సోమలింగారెడ్డి, ఎన్‌బికె ఫ్యాన్స్ మల్లికార్జున, ఎస్‌వి నారాయణ, హరికృష్ణ, మని శేఖర్ రెడ్డి, చంద్రశేఖర్, త్యాగరాజు, నరేష్ కుమార్ యాదవ్, ఈశ్వర్, చంద్ర, శంకర, వీరనారాయణ పాల్గొన్నారు